LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

D.R. UTTHANA DAYS INN

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల శాకాహార రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుంచి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.
- ప్రతిరోజూ మధ్యాహ్నం 12.00 గంటల నుండి 3.00 గంటల వరకు వెజిటేరియన్ లంచ్ రూ.59లకే, నాన్ వెజిటేరియన్ లంచ్ రూ.74లకే కలదు

Ph : 317777 - 10 Lines; Cell : 98481 70080; 98490 04565

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 16 | 20.4.2001 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# పోలీసు వ్యవస్థపైనే ప్రజలలో విరక్తి!

రాష్ట్ర పోలీసు యంత్రాంగం పరువు వీధిన పడిపోయింది. ఖాకీ చొక్కాలపైనే ప్రజలకు విరక్తి కల్గే వాతావరణం ఏర్పడింది. పోలీసు ఉన్నతాధికార్లు క్రిమినల్స్‌తో చేతులు కల్పడమే కాదు - తామే క్రిమినల్స్‌గా మారిపోయిన భయానక పరిస్థితి రాష్ట్రంలో నెలకొంటున్నది.

ఎక్కడో బీహార్‌లోనో, ఉత్తర ప్రదేశ్‌లోనో బందిపోట్లతోను, బందిపోట్ల కంటే భయంకరులైన రాజకీయ రౌడీలతోను పోలీసు యంత్రాంగం కుమ్మక్కు అవుతుంటుందని; వారితో కలిసి అరాచకాలు సృష్టిస్తుంటుందని పత్రికలలో చదివి; ఔరా అని ఆశ్చర్య పోతుంటాము. కాని నాగరికతకు, చట్టబద్ధ పాలనకు ప్రతీక వంటి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా పోలీసు అధికారులు థర్డ్ రేట్ క్రిమినల్స్ వలె వ్యవహరిస్తున్నారన్న నిజం వెలికి

## ఇద్దరు మాజీ నక్సలైట్లతో ఉన్నతాధికార్ల లాలూచీ కథలు వింటుంటేనే గుండె బేజారెత్తుతున్నది!

రావడంతో రాష్ట్ర ప్రజలందరూ కలవర పడిపోతున్నారు; కలత చెందుతున్నారు.

కొలంబో విమాన ప్రమాదంలో కత్తుల సమ్మయ్య చావు పోలీసు వ్యవస్థలోని దారుణ నేర ప్రవృత్తిని లోకానికి చాటి చెప్పింది. సమ్మయ్య పీపుల్స్‌వార్ నక్సలైట్లలో కీలక నాయకుడు. కాని తన భార్యను సాటి నక్సలైట్ చెరచడంతో తిరుగుబాటు ప్రకటించి, మరొక అగ్ర నాయకుడ్ని చంపి పోలీసులకు లొంగిపోయాడు. అప్పటికే అతడిపై చాలా కేసులున్నాయి. డిఐజి వ్యాస్ హత్య కేసులోనూ అతడు ముద్దాయి. తమకు లొంగిపోయినప్పటి నుంచి సమ్మయ్యను సర్కారు వారి అల్లుడి వలె గౌరవిస్తున్నది పోలీసు శాఖ. అత్యాధునిక ఆయుధాలు ధరించి తిరగడానికి అనుమతి ఇచ్చింది. ఈ ఆసరాతో సమ్మయ్య పెట్రేగి పోయాడు. హైదరాబాదు, విజయవాడ తదితర నగరాలలో భూ ఆక్రమణలు, రౌడీ మధ్యస్తాలు, పలు రకాల వ్యాపారాలుచేసి కోట్లకు పడగలెత్తాడు. అయితే వీటన్నిటిలో హైదరాబాదులోని పలువురు ఉన్నతాధికారులకు ప్రమేయం వున్న సంగతి సమ్మయ్య మరణంతో కాని బయటపడలేదు. ఒక వ్యాపార వప్పందం చేసుకొను కొలంబో మీదుగా జర్మనీకి ప్రయాణం కట్టిన సమ్మయ్య కొలంబో విమానాశ్రయంలో ఒక ప్రమాదంలో మరణించాడు. ఆ వార్త వెలువడడంతో మొత్తం కథ బయటకు వచ్చింది.

క్రిమినల్ కేసులు పెండింగ్‌లో వుండేవారికి పాస్‌పోర్టు ఇవ్వరు. కాని డజను హత్య కేసుల్లో ముద్దాయి అయిన సమ్మయ్యకు పోలీసు ఉన్నతాధికారుల సిఫార్సుతో ఆఘమేఘాల మీద పాస్‌పోర్టు మంజూరైంది. `ఈనాడు'తో సహా అన్ని ప్రధాన దినపత్రికలూ దీనిపై వార్తా కథనాలు ప్రచురించాయి. తీగలాగితే డొంక కదిలినట్లు పలువురు

తరువాయి 12వ పేజీలో

VRIAS

# V.R. INSTITUTE OF ADVANCED STUDIES

(Affiliated to Sri Venkateswara University, Tirupati - 517 502)

A.C. Subbareddy Building (V.R. Law College), Nellore.

V.R. College, Nellore, imparting quality education for the past 120 years now offering the following courses for the academic year 2001 - 2002.

- Experienced faculty.
- Well equipped Science Laboratory.
- State-of-the-Art Computer Laboratory.

B.Sc., : 1. Mathematics, Physics, Computer Science.
2. Mathematics, Statistics, Computer Science.
3. Micro-biology, Bio-chemistry, Chemistry.
4. Bio-chemistry, Chemistry, Zoology.

B.Com., : Computer Applications






92% results in 1999 - 2000 with 31 distinctions out of 80 intake.

Raji - Raji Ads

# 'బ్రాందీ' కంపుకు లంచాల 'సొంపు'

గూడూరు రూరల్ ఎస్ఐ అవినీతి మల్లునిలా తయారయ్యారు. న్యాయ, అన్యాయాలతో ప్రమేయం లేకుండా ముడుపులే ధ్యేయంగా పనిచేస్తున్నా డాయన. లంచం ఇచ్చిన వారికే స్టేషన్‌లో న్యాయం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. ఇటీవల రూరల్ పరిధిలోని పాలిచెర్ల గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి హాజరైన

## గూడూరు రూరల్ పోలీసు 'వ్యాపారం'

నోడల్ అధికారికి, గ్రామస్తులు తమ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ బ్రాందీ షాపును గూర్చి చెప్పారు. నోడల్ అధికారి బెల్ట్ షాపు నిర్వాహకుడు రమణయ్య వద్ద 144 మద్యం బాటిళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, బాటిళ్లు, అతడ్ని రూరల్ పోలీస్ స్టేషన్‌లోని ఎస్ఐకు అప్పగించారు. అసలు బ్రాందీ షాపు యజమాని కరుణాకరరెడ్డి భారీ ముడుపులు చెల్లించడంతో 123 బాటిళ్లు ఎస్ఐ తీసుకొని, 21 బాటిళ్లు స్వాధీనం చేసుకొన్నట్లు రమణయ్య కోర్టుకు హాజరు పర్చారు. ఇదే విధంగా చెన్నూరు సమీపంలోని ఒక తోటలో వ్యభిచారం జరుగుతున్న విషయాన్ని కొందరు ఫోను ద్వారా పోలీస్ స్టేషన్‌కు తెలియజేయగా, అక్కడకు వెళ్లి ముడుపులు పుచ్చుకొని ఎస్ఐ కేసు పెట్టకుండానే వారిని వదలి వేసినట్లు తెలిసింది. ఇటీవల గూడూరులో జరిగిన మైత్రీ క్రీడోత్సవాల పేరిట గ్రామాల్లో ఎస్ఐ భారీ దండకాలు చేసి వెనకేసుకొన్నారన్న ఆరోపణ వుంది. సిరామిక్ ఫ్యాక్టరీ దొంగతనం కేసును కూడా ఎస్ఐ ముడుపులు తీసుకొని ప్రక్క త్రోవపట్టించారన్న విషయం గూడూరులో కోడై కూస్తుంది. కావలిలో ఎస్ఐ సాగు చేస్తున్న రొయ్యల చెరువుకు రోజుకొకర్ని కాపలాకు పంపుతున్నాడట. ఎస్పీ శ్రీనివాసరెడ్డి హయాంలో సైతం ఇంత అవినీతికి పాల్పడే ధైర్యం రూరల్‌ఎస్ఐకు ఉండడం ఆశ్చర్యమే. బహుశా ఈ విషయం ఎస్పీ చెవికి సోకివుండదు.

# రాపూరులో తుపాకుల ఖార్ఖానా

రాపూరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రమయ్యింది. గతంలో ఇక్కడ 500 రూపాయల నోట్లు తయారు చేసి హైదరాబాదు తీసుకెళ్లి చలామణి చేస్తూ అక్కడ పట్టుబడే వరకు ఏ ఒక్కరు కనుగొనలేక పోయారు. విషయాలన్నీ తెలిసాక అందరూ ఔరా అంటూ నోరెళ్ల బెట్టారు. ప్రస్తుతం

## జిల్లావార్తలు

రాపూరులోని కొండ క్రింద గ్రామాల్లో కడప జిల్లాకు చెందిన వ్యక్తులు మకాం వేసి సింగిల్, డబుల్ బ్యారెల్ గన్లు తయారు చేసి కారుచౌకగా అమ్ము తున్నారు. వీటిని కొనుక్కొన్నవారు అడవుల్లో జంతువుల వేటకు, బస్సు దోపిడీలకు తగిన ఆయుధాలుగా వీటిని పెట్టుకొంటున్నారు. ఇటీవల ఎస్పీ స్పెషల్ పార్టీ పోలీసులు ఒక తెలుగుదేశం కార్యకర్తను అక్రమంగా ఆయుధం కలిగి వున్నాడని అనుమానించి, అరెస్ట్ చేసి వెంకటగిరి కోర్టులో హాజరు పర్చారు. కాని అరెస్ట్ చేసిన వ్యక్తికి తుపాకి ఎక్కడ నుంచి వచ్చిందనే విషయాన్ని విచారణ చేయడంలో మాత్రం విఫలమయ్యారు. ఎస్పీ ఈ వ్యవహారంలో కాస్త లోతు దర్యాప్తు జరిపిస్తే రాపూరులోని తుపాకుల కార్ఖానా బయటపడుతుంది.

### దేవాలయంలోకి వెళ్లేందుకు పోరాటం!

50ఏళ్ల క్రితమే నెల్లూరీయుడు పొట్టి శ్రీరాములు జిల్లాలో దళితుల దేవాలయ ప్రవేశానికి పోరాటం చేసి విజయం సాధించిన చోట; మళ్లీ ఈ దురాచారం కనపడడం విడ్డూరమనిపించినా ఈ విషయం యదార్థం. నెల్లూరుకు 30 కిలోమీటర్ల దూరంలో వున్న గొల్లకందుకూరులో ఈ దురాచారం గత కొన్నాళ్లుగా కొనసాగుతోంది.

తరువాయి 12వ పేజీలో



జిల్లా గ్రంథాలయ సంస్థ చేర్మన్‌గా ఎర్రంరెడ్డి గోవర్థన్ రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న సంస్థ కార్యదర్శి జగన్మోహనరావు. ప్రక్కన సభ్యులు వెంకురెడ్డి, చంద్రశేఖర్ వున్నారు.

# కరవు నిధులకు తెలుగు దరువు

కరవు నిధుల కాంట్రాక్టులు పొందేందుకు వెంకటగిరి తెలుగునేతలు పరుగులు తీస్తున్నారు. జిల్లాలో కరవు ప్రాంతాలుగా ప్రకటించిన 17 మండలాలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు మంజూరు చేసింది. ఈ మొత్తాన్నీ మండలానికి ఆరేడు లక్షల వంతున కలెక్టర్ మంజూరు చేశారు. వెంకటగిరి మండలంలో ఈ నిధులన్నింటిని చెరువు రిపేర్లకు కేటాయించారు. సహజంగా ఈ పనులన్నీ నీటి వినియోగదారుల సంఘాల నేతృత్వంలో జరగాలి. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ నేతృత్వంలోని చెరువులకు నీటి వినియోగదారుల సంఘాలు లేవు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ పనులను ఆయకట్టుదారులతో ఏర్పాటు

## వెంకటగిరిలో నేతల తీరిది

చేసిన కమిటీ లేదా మేజర్ ఆయకట్టు దారుడికి అప్పగించి అతని చేత చేయించాలని చట్టం చెబుతుంది. కానీ నిబంధనలు తీసిగట్టున పెట్టి చోటామోటా తెలుగుదేశం నేతలు అధికార్లను బెదరించి ఈ పనులు పొందేందుకు రంగం సిద్ధం చేసుకొన్నారు. కలెక్టర్ ఈ వ్యవహారాన్ని పరిశీలించి సరిదిద్దాల్సి వుంది.

## తోటపల్లిగూడూరులో కలెక్టర్‌పై అసంతృప్తి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ 16తేది తోటపల్లిగూడూరు మండలంలో పర్యటించి ప్రజల విజ్ఞప్తులు

తరువాయి 7వ పేజీలో

స్థాపితం: 1979
ఫోన్స్: 327595, 329889, 329986

శ్రీ బాలాజి విద్యాలయం
ఇంగ్లీషు మీడియం హైస్కూల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ)
బాలాజీ నగర్ :: నెల్లూరు. 2 — కరస్పాండెంట్ : డి. విఠల్‌రావు

CLASSES : Nursery, Kinder Garten, 1st Class to 10th Class (English Medium)
6th Class to 10th Class (Telugu Medium) and
Coaching Centre for Both Media Students.

10th CLASS 1st BATCH STARTS ON 02-05-2001

HIGHEST MARKS SECURED IN Xth STANDARD YEAR WISE
1999-2000 537/600 | 1998-1999 532/600 | 1997-1998 510/600

ప్రత్యేకతలు
- మా 26 సం.ల అనుభవంతో 10వ తరగతి విద్యార్థుల కోసం తయారు చేసిన ప్రశ్నలలో 95 నుండి 100 శాతం ప్రశ్నలు ప్రతి సబ్జెక్టులోను పబ్లిక్ పరీక్షలలో వస్తున్నవి.
- మేము తయారు చేసిన బిట్స్ 85 నుండి 95 శాతం వరకు వచ్చుచున్నవి.
- పబ్లిక్ పరీక్షలు అయిపోయిన వెంటనే మేము బిట్‌పేపర్లు సంపాదించి మేము చదివించిన బిట్స్ పరీక్షలలో వచ్చినవో, లేదో వెరిఫై చేయుచున్నాము.
- Below Average Students కొరకు Limited questions, Limited Bits తయారు చేసి చదివించుచున్నాము.
- Average Students కూడ 1st Class తెచ్చుకొనుటకు వీలుగా Material తయారు చేయుచున్నాము.
- Above Average Students చేత Text Books ను Through గా Study చేయించుచున్నాము.
- Public Examsలో అవసరమైన చోట సమాధానములు వ్రాయునట్లుగాను, అనవసరమైన Matter వ్రాస్తూ Time Waste చేయకుండునట్లుగాను శిక్షణ యిచ్చుచున్నాము.

చదువు నందు శ్రద్ధ కలిగి Xth Classలో మంచి మార్కులు తెచ్చుకోవాలనుకునే వారికి సరియైన స్కూలు
శ్రీ బాలాజి విద్యాలయం
వివరములకు స్కూలు ఆఫీసులో సంప్రదించండి.



డి. విఠల్ రావు, కరస్పాండెంట్

పెండ్లి పట్టుచీరల నిలయం "చందన"
కంచి పట్టు చీరలు, గద్వాల్, ధర్మవరం,
వెంకటగిరి, ఫ్యాన్సీ, హ్యాండ్‌లూమ్ చీరలు
వేలాది రకాలు
అత్యంత తక్కువ ధరలకే
సూటింగ్స్ :: షర్టింగ్స్ :: రెడీమేడ్స్
చందన బ్రదర్స్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు
WE ACCEPT ALL BANK CARDS

Raj Ads. Ph: 324110

# విరక్తి

మొదటి పేజీ తొరవ

ఐజి, డిఐజి స్థాయి అధికార్లతో సమ్మయ్యకు గల లోపాయికారి వ్యాపారాలు, లాలూచీలు వెల్లడైనాయి.

నాలుగు వారాల క్రితం పట్టుబడిన నకిలీ నక్సలైటు చిదర శ్రీనివాస్ వ్యవహారంతోనే పోలీసు అధికారుల పట్ల వ్యాపించి వుండిన వదంతులు - సమ్మయ్య దావుతో నిర్ధారణ కావడంతో మొత్తం పోలీసు యంత్రాంగం పరువు బజారున పడింది. నక్సలైట్ పేరు చెప్పి, పెద్ద పెద్ద వ్యాపారులను బెదరించి, బ్లాక్‌మెయిల్ చేసి డబ్బు గుంజి శ్రీనివాస్ దగ్గర నలుగురైదురు పోలీసు ఉన్నతాధికారులు 3 కోట్ల రూపాయల వరకు తమ లంచాల సొమ్ము దాచి పెట్టారట. దానితో అతడు వడ్డీ వ్యాపారం చేసేవాడట. శ్రీనివాస్‌ను అరెస్ట్ చేయగానే, ఒక ఎఎస్‌పి స్థాయి అధికారి పోలీసుల స్వాధీనంలో వుండిన ఖరీదైన కారును దౌర్జన్యంగా విడిపించుకొని పోయాడు.

పోలీసు ఉన్నతాధికారులు క్రిమినల్స్‌గా మారిన కథలు పత్రికల్లో చదివిన జనం కలత చెందినా - రాష్ట్ర ప్రభుత్వంలో మాత్రం ఉలుకు, పలుకు లేదు. ఈ వార్తలను విస్మరించడానికి ప్రయత్నించాడు ముఖ్యమంత్రి చంద్రబాబు. పత్రికల వార్తల ఆధారంగా వీరిపై చర్యలు తీసుకొంటే చాలా పెద్ద తలలు నేల రాలతాయని భయపడ్డారాయన. జనం కళ్ల నీళ్లు తుడవడానికి అడిషనల్ పోలీసు కమీషనర్ అరవింద రావు ఈ ఘటనలపై విచారణ జరుపుతారని ప్రకటించాడు. అయితే ఆ ప్రయత్నం వికటించింది. పోలీసు అధికారుల అవినీతి, అక్రమాలపై మరొక పోలీసు అధికారి జరిపే దర్యాప్తు ఎంత మేర విశ్వసనీయత పొందగలదో వివరించనవసరం లేదు కదా? దానిపైనా విమర్శలు రావడంతో, అరవిందరావును తప్పించి, సీనియర్ ఐఎఎస్ అధికారి రంగాగారిని ఎంక్వైరీ కమీషనర్‌గా నియమించారు. కాని ఇది సైతం కంటి తుడుపు చర్యే! దర్యాప్తు అనుభవం కల్గిన సిబిఐ వంటి సంస్థ సహకారం లేకుండా, ఆఫీసు గదికి పరిమితమయ్యే ఐఎఎస్ అధికారి ఎటువంటి విచారణ జరపగలడు? సాధారణ పోలీసు యంత్రాంగం తమ ఉన్నతాధికార్లకు వ్యతిరేకంగా దర్యాప్తుకు సహకరిస్తుందా?

ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి వుంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉన్నతాధికారులందరినీ పదవుల నుంచి తప్పించి, ఏదైనా దర్యాప్తు సంస్థను రంగంలోకి దింపి వుండాలి. అయితే ఒకేసారి అరడజను మంది సీనియర్ ఐపిఎస్ అధికారులు క్రిమినల్స్ అని తేలితే పోలీసు వ్యవస్థ పట్లనే ప్రజలలో విశ్వాసం నశించి పోతుందని భయపడి, ఈ సమస్యను ప్రక్కదారి పట్టించ చూస్తున్నారు.

అయితే - ఈ సంఘటనలు విన్నతర్వాత రాష్ట్రంలో ప్రజలకు రక్షణ ఎక్కడ వుంది అన్న ప్రశ్న ఉత్పన్నమౌతున్నది. రక్షకులుగా వుండవలసిన ఉన్నతాధికారులే క్రిమినల్స్‌గా మారిపోతే ఇక ప్రజలకు దిక్కెవరు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. ఇప్పుడు వెల్లడైంది కేవలం ఇద్దరు నక్సలైట్లతో లాలూచీ వ్యవహారం మాత్రమే. రాష్ట్రంలో ఇటువంటి నేరస్తులు ఇంకెంత మంది వున్నారు, వారితో ఎవరెవరికి ఏ ఏ పోలీసులతో సంబంధాలు వున్నాయి అని ఆలోచించుకొంటే గుండె బేజారుకాక తప్పదు.

# జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

గ్రామంలోని యామాలమ్మ గుడిలోకి అరుంధతీయులను రాకుండా అగ్రవర్ణాల వారు అడ్డుకొంటున్నారు. కాని తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఇంత వరకు వారు ధైర్యం చేసి చెప్పలేదు. కాని ఏడుగురు తెగబడి జిల్లా అధికారులకు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. దీంతో రెండు వారాల ముందు ఆర్డీఓ స్థాయి అధికారులు, అంబేద్కర్ జయంతి రోజు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ శ్రీనివాసరెడ్డి, రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎమ్పీ రాజేశ్వరమ్మ మూకుమ్మడిగా ఆ గ్రామానికి తరలి వెళ్లి, అరుంధతీయులను దేవాలయంలోకి తీసుకెళ్లి పూజలు చేయించారు. కానీ ఈ పూజలు తాత్కాలికంగా కొన్నాళ్లు సాగి పూర్వ పరిస్థితులు మళ్లీ నెలకొనేట్లున్నాయి.

అగ్రకులాల పెత్తనం గల గొల్లకందుకూరులో 400 గడపలున్నాయి. రెడ్లవి 45, మైనార్టీలు 10, కుమ్మరివాళ్లు 10, అరుంధతీయులు 140 గడపలు, మిగతా ఇతర కులాల వాళ్లున్నారు. అరుంధతీయులంతా అగ్రకులాల వారిపొలాల్లో కూలీలు, వారి ఇళ్లలో పని చేసుకొని బ్రతికేవారు. వీరి ముందు కూర్చొనే ధైర్యం గ్రామంలో ఎవరికీలేదు. 90 శాతం నిరక్షరాస్యులు కావడంతో ఈ పరిస్థితులు ఇదే విధంగానే కొనసాగిపోతున్నాయి. గ్రామంలో కష్టపడి చదువుకొని ప్రస్తుతం చిత్తూరులో డాక్టర్‌గా పనిచేస్తున్న శేఖర్ 1987లో యామాలమ్మ గుడిలో పూజ చేయడానికి వెళ్తే రానీయలేదట. అప్పుడు అతను మొదలెట్టిన ఒంటరి పోరాటానికి నాలుగేళ్ల తర్వాత ఏడుమంది మద్దతు కూడగట్టగలిగాడు. వీరు పలుసార్లు దేవాలయానికి వెళ్లినా పూజారి శివదాసం వెంకటేశ్వర్లు దేవాలయంలోనికి రానిచ్చేవాడు కాడట. కొన్ని సార్లు గుడితలుపులు సైతం మూసుకెళ్లిన సందర్భాలున్నాయి. నెల రోజుల క్రిందట మరణించిన అరుంధతీయుడు వెంకయ్య కర్మకాండలు చేయను తాను రానని పూజారి హఠం పట్టడంతోపాటు, కావలి నుంచి మరో పూజారిని తీసుకొచ్చినా అతన్ని అక్కడకు వెళ్లనీయ లేదు. దీంతో కడుపు మండిన అరుంధతీయులు జిల్లా అధికారులను ఆశ్రయించి తాత్కాలిక విజయం సాధించారు. యామాలమ్మ కరుణిస్తే గాని పూర్తి విజయం సాధించలేరేమో?

* * *

VR
CHILDREN'S ACADEMY
V.R. HIGH SCHOOL CAMPUS, NELLORE - 524 001.
An Institution with an Intuition ..
.. to bring up the children to live in a better world.

Affordable Fee Structure
Outstanding Educational Structure
ADMISSIONS START FROM 26-4-2001
LKG TO 10TH CLASS
Anam Vivekananda Reddy
Secretary & Correspondent
Y. Srinivasa Rao
Director

A Strong Foundation for your child's Education
at
Gomathy School

Nursery to X class
I to V class CBSE Syllabus
VI to X class with State Syllabus (Recognised by Govt. of A.P.)
* RESIDENTIAL FACILITY * SPACIOUS CLASSROOMS TO BE EQUIPPED WITH MODERN TEACHING AIDS. * A SPORTS TRACK, TENNIS COURTS, FOOTBALL AND CRICKET GROUNDS AND A SKATING RINK * AN OPEN AUDITORIUM * AN AMPHITHEATRE * EVERY CLASSROOM WITH A SCIENCE CORNER * TRADITIONALLY STYLED DANCE, MUSIC, DRAWING AND PAINTING CENTRES. * A TEACHER TRAINING WORK SHOP CENTRE. * CONCEPTUAL TEACHING THROUGH SPECIALLY PREPARED SOFTWARE * A RIGID SYSTEM OF TRAINING TO ACHIEVE THE BEST RESULTS FOR HIGHER CLASSES
COMING UP...SWIMMING POOL, FACILITY FOR SCREENING MOVIES, A MATH LAB, BOTANICAL AND KITCHEN GARDENS AND A COMPUTER LAB
319748, 319749; 16/1681, Ramamurthy Nagar, Nellore. E-mail:Gomathy@vsnl.com